## కాలమ్ దాటని కథ

కొంత మందికి 'ఆడవారి' మీద చాలా చులకన భావం ఎందుకుంటుందో ఎవ్వరికీ అర్థంకాదు. అలాంటి వారిలో వెంకటేశ్వరరావు ముఖ్యుడు. ఆడవారు కేవలం పడక సుఖానికి తప్పఇంకెందుకూ పనికి రారని అతని ప్రగాఢ విశ్వాసం. అందుకే అతను మాట్లాడేప్పుడూ, రాసేటప్పుడు ఆడవారిని చాలా చులకన చేసి మాట్లాడడం, రాయడం చేస్తుంటాడు. అతనెంత గొప్ప రచయితంటే మొగుడు ఆఫీసు కెళ్ళి వచ్చేలోపల 'ఆడది' ఎంత పనైనా చేస్తుందనే భావంతో చాలా కథలు వ్రాసి- ఆడవారి విమర్శలకే కాకుండా- చాలా పత్రికల దృష్టిలో మైనస్ జాతకుడుగా పడిపోయాడు.




అటువంటి వెంకటేశ్వరరావు ఇప్పుడు పిచ్చిపట్టినట్టు ప్రతి వూరూ తిరుగుతున్నాడు. ప్రతి గడపా ఎక్కి దిగుతున్నాడు. అతని ప్రయత్నాలేం ఫలించలేదు. ఎక్కడకు పోయినా చుక్కెదురే.

అతను గత ఏడు సంవత్సరాలుగా అలా తిరుగుతూనే వున్నాడు. ఇప్పుడు రచనలు చేయడంలేదు. ఆడవారి గురించి అసహ్యంగా మాట్లాడడం చేయడంలేదు. మౌనంగా, విరాగిగా, పిచ్చివాడుగా- ఆతృతగా తిరుగుతున్నాడు.

కారణం! అతనే వూరు పోయినా, ఏగడప ఎక్కినా అతన్ని గుర్తుపట్టి, అతను లోగడ పాఠకులకి ఇచ్చిన ప్రశ్నలు-జవాబులు చదివిన వారు- "మీకూ- మీ సంబంధానికి వో దణ్ణం! మా అబ్బాయిని,మీఅమ్మాయిని ఇవ్వంకాక ఇవ్వం!" అంటూ జవాబుచెప్పి తలుపులు వేసేసుకొంటున్నారు.

ఇప్పుడతన్ని ఎవ్వరూ ప్రశ్నలు వేయడంలేదు.

అతనెవరికీ 'జవాబు'లిచ్చే పరిస్థితిలో లేదు.

అతనికి ఎదురుగా నిలబడిన వొకే ఒక ప్రశ్న

' తన కూతురి పెళ్ళి
ఎలా చేయడం? '

—ప్రసాదార్కె

## మళ్ళీ కన్యాశుల్కం

'కన్యాశుల్కం'లో 'మంచి మనుషుల'ను వేళ్ళపై లెక్కించవచ్చు. కరటకశాస్త్రి వాళ్ళల్లో ఒకడు. అగ్నిహోత్రావధాన్లుకు బావమరిది. మధురవాణికి పూర్వపరిచయస్తుడు - ఈ సంగతి తెలిస్తే అగ్నిహోత్రావధాన్లు ఏమంటాడో!

కరటకశాస్త్రిది నిశితమైన బుర్ర. గిరీశాన్ని రెండు మాటల్తోనే పోల్చివేశాడు. "ఇన్నాళ్ళకు మా అగ్నిహోత్రుడికి తగ్గవాడు దొరికాడు" అన్న కొద్ది క్షణాలకే "తర్ఫీదు మా చక్కగా వుంది" — వెంకటేశం విషయంలో- అని గిరీశానికి పెందరాళే ఉద్వాసన చెప్పించాలనుకున్నాడు. కాని అంతకంటే రాచకార్యం ఎదురైనందువల్ల తర్వాతి చర్యలు సాధ్యపడలేదు. ఆ రాచకార్యం అగ్నిహోత్రావధాన్లు కూతురు సుబ్బికీ, లుబ్ధావధాన్లుకూ జరగబోయే వివాహాన్ని నిరోధించడం వల్లే. ఇదీ ప్రణాళిక. అయితే ఇందులో కరటకశాస్త్రి చేసిన త్యాగమొకటుంది. ఈ నాటకం ఆడినందుకు ప్రతిఫలంగా మహేశాన్ని ఇల్లరికపుటల్లుడుగా చేసుకుంటాడు. అలా అని సంస్కృత గ్రంథం మీద ప్రమాణం చేస్తానంటాడు. శిష్యుడు గిరీశంగారి వడిగి ఇంగ్లీషు పుస్తకం తెస్తానంటాడు. ఆ వ్యవహారం వేరే మాట్లాడుకుందాం.

రామప్పంతులు ఇంటలేని 'క్షణం' కోసం ఎదురు చూసి అతని 'సాని'తో ఈ నాటకానికి నాంది పలుకుదామనుకున్న కరటకశాస్త్రికి 'అనుకోని తీర్థం' - మధురవాణి ఎదురైంది. ఇక ప్రయోక్త కరటకశాస్త్రి కాదు, మధుర వాణి. అయితే మధురవాణి సారథ్యం, రామప్పంతులు కుట్ర, లుబ్ధావధాన్లు కాపీనం, పరోక్షంగా హెడ్ సహకారం ఇలా 'ఇదం కాష్ట మిదంకాష్టం' కలిసినా... నాటక ప్రయోగంలో 'ప్రమాదం' తప్పలేదు.

మహేశం మీనాక్షి ధాటికి తట్టుకోలేక పారిపోతూ

## ప్రయోక్త : కరటకశాస్త్రి

— సుబ్బికి బాల్యావస్థ దాటలేదు; లుబ్ధావధాన్లుది రెండో బాల్యావస్థ. "తాంబూలాలిచ్చేను. తన్నుకు చావండి" అని ధార్ష్యంగా చెప్పాడు అగ్నిహోత్రావధాన్లు. "నాతో చెప్పకుండానే?" అన్న భార్యతో "ఆడముండల్తోనా ఆలోచన?" అని గర్జించాడు అగ్నిహోత్రావధాన్లు. "ఈ పెళ్ళి ఆపకపోతే ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాన"ని ఆక్రోశించిన వెంకమ్మకు తప్పనిసరిగా హామీ ఇస్తాడు కరటకశాస్త్రి "ఈ పెళ్ళి ఆపుతాన"ని. అయితే, ఈ వాగ్దానమిచ్చిన క్షణాన కరటకశాస్త్రికి ఏ ఊహా లేదు. ఏ ప్రణాళికా లేదు.

అగ్నిహోత్రావధాన్లును అడ్డుపెట్టగల తాహతులేదు కాని, మేనకోడల్ని రక్షించడం తన 'తక్షణ కర్తవ్యమ'ని నిశ్చయించుకున్నాడు కరటకశాస్త్రి. కాని, పరిష్కార మార్గం? కరటకశాస్త్రి సంస్కృత పండితుడు — వేదాలు కాదు కావ్యాలు - నాటక ప్రయోక్త. అందుకనే అతనికి సహజ పరిష్కారం తట్టలేదు, తట్టదు. అందుకే ఒక నాటకమాడి మాత్రమే దీన్ని సాధించగలనని కరటకశాస్త్రి నిర్ణయించాడు.

లుబ్ధావధాన్లు పిసినారితనం, అతని సహోదారు రామప్పంతులు కక్కుర్తి - దేవుడు మేలు చేస్తే - రామప్పంతులుంచుకున్న 'సాని' సహకారం (వెలతోనే) ... ఈ మూడు అంశాల ఆధారంగా తన నాటకం కొనసాగించాలి. ఇవే అతనికి పనికివచ్చే భౌతికమైన 'సరుకు'. మరోవైపున కరటకశాస్త్రి శిష్యుడు మహేశం "జుట్టు దువ్వి కోక కడితే పజ్యాండేళ్ళ పడుచు"లాగా వుంటాడు. ఈ "పడుచు"ను వొకగా అమ్మి లుబ్ధావధాన్లుకు అంటగట్టగలిగితే మేనగోడలు సుబ్బి రక్షింపబడి

రెండు చిక్కులు తెచ్చిపెట్టాడు. మధురవాణి పెళ్ళి నాడు అరువు ఇచ్చిన కంటె ఒక సమస్య అయితే, దానికనుబంధంగా 'పెళ్ళికూతురు'ను లుబ్ధావధాన్లు, అతని కూతురు మీనాక్షి కలిసి చంపారని ఖూనీ కేసు పెట్టబడింది. ఇది రకరకాల చిక్కుముళ్ళమయం.

అనేక రకాలైన ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను సూచిస్తూ, కరటకశాస్త్రి మధురవాణిని బతిమాల్తాడు. అనునయంగా ప్రాధేయపడతాడు. ఆఖరుకు డిప్టీ కలెక్టర్ 'కోరిక'ను మన్నించవలసిందిగా కూడా చెపుతాడు. మధురవాణి అప్పటికే "సీమ కుక్కలనూ, జాతి కుక్కలనూ" అసహ్యించుకోసాగింది. కనకనే ఆ సమస్యా పరిష్కారం రుజుమార్గంలోనే సాధించింది. అయితే ఇక్కడ కరటకశాస్త్రి గొప్పతనం ఒకటుంది. సౌజన్యారావు పంతులు మంచితనాన్ని ఒక సహజ గుణంగా "చేప లెందుకు ఈదుతున్నాయి, పక్షు లెందు కెగురుతున్నాయి" - మధురవాణికి చెప్పగలిగాడు. "అలా ఎగరడమూ, ఈదడమూ" నేర్చుకోకూడదా?- అది మధురవాణి ప్రశ్న. అవునని సమాధాన పడి ... సహజ పరిష్కారం చేసింది. కరటకశాస్త్రి మంచివాడే. సందేహం లేదు. కాని అతడు సమస్యల పరిష్కారం ధీరోదాత్తంగా సాధించలేదు. కరటకశాస్త్రి లాంటివారికి సరైన సహకారం లభించినప్పుడు మాత్రమే ... ప్రయోజనముంటుంది. అతడు ఊహల్లో విహరించడుకాని, వాస్తవలోకమూ అతనికి తెలియదు. అందుకే అతడు కార్యవాదిగా మిగల్లేదు. ఏమైనా మంచివాడు కదా! ఆ పైన పండితుడు..పాపం!

—హరి